క్లుప్తంగా

ఏటా మట్టి వినాయకుడే..



మరిపెడ: మండల కేంద్రంలోని రామాలయంలో ఏటా మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజిస్తున్నామని నిర్వాహకుడు గర్రెపల్లి నాగేష్ తెలిపారు. అలాగే తొమ్మిదిరోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక



మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు మనుకోట మున్సిపల్ పరిధి అనంతరం మోడల్ స్కూల్ విద్యార్థిని ధరావత్ హారిక ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దార అమరావతి, పీడీ వర్మ బుధవారం తెలిపారు. జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో పరుగు పందెంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈనెల 21న హనుమకొండ జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

క్రీడా పాఠశాలలకు..

దంతాలపల్లి: మండలంలోని దాట్ల పాఠశాలకు చెందిన 5వ తరగతి చదువుతున్న వర్షిత, 4వ తరగతి చదువుతున్న పస్తం మోజేస్ ఎంపికైనట్లు హెచ్ఎం దాసరోజు సంజయ్ కుమార్ బుధవారం తెలిపారు. సీటు సాధించిన విద్యార్థులను హెచ్ఎం అభినందించాడు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కంచర్ల ప్రభాకర్, ఉపాధ్యాయులు జహీర్, రవీందర్ నాయక్, అనిత, రవీందర్, సరిత ఉన్నారు.

సన్మానం



మహబూబాబాద్ రూరల్: మట్టి వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనలో 34వ వార్డు కౌన్సిలర్ దంపతులు గుండా స్వప్నరాజశేఖర్ ఈ ఏడాది ఆదర్శంగా నిలిచారు. గతంలో కూడా వారు మట్టి గణపతులనే ఏర్పాటు చేశారు. బుధవారం 'నేనుసైతం' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ వార్డు కౌన్సిలర్ దంపతులు గుండా స్వప్నరాజశేఖర్‌లకు మట్టి వినాయక విగ్రహం వెలసిన మండపంలోనే శాలువా కప్పి సన్మానించారు.

సీసీ రోడ్లతో గ్రామాల అభివృద్ధి

కురవి: గ్రామాల్లో సీసీ రోడ్లతో అభివృద్ధి జరుగుతాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తూరు(జీ) గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో కరుణాకర్, కృష్ణ, రాములు, సంపత్, రవి, ప్రసాద్ పాల్గొన్నారు.

బ్యాగుల పంపిణీ

తొర్రూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులను ఆదుకునేందుకు అన్నివర్గాల ప్రజలు ముందుకు రావాలని లయన్స్ జోన్ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి కోరారు. మండలంలోని మడూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాత సూరం భాస్కర్ రెడ్డి, సేవా తరుణి అధ్యక్షురాలు వజినపెల్లి శైలాజ, ప్రతినిధులు వాణి, శ్రీదేవి, మానస, శ్రీనివాస్, హెచ్ఎం రఘునందర్‌రావు, ఇన్‌చార్జ్ హెచ్ఎం వీరస్వామి పాల్గొన్నారు.

దాతలకు సన్మానం

గార్ల: మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రెడ్‌స్టార్ బ్లడ్ డోనార్స్ క్లబ్‌కు చెందిన రక్తదాన దాతలకు బుధవారం గార్లలోని గణేష్ యువసేన సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఆపదలో ఉన్న రోగులకు ఉచితంగా ఆరేళ్లుగా రక్తదానం చేస్తున్న బ్లడ్ డోనార్స్‌ను అభినందించారు. కార్యక్రమంలో కట్టా రమేష్, విశాల్‌జైన్, రక్తదాన దాతలు ఎం.వెంకటరమణ, శ్రీను, మౌనిక, కొండయ్య పాల్గొన్నారు.

కాషాయ జెండా ఎగరడం ఖాయం

దంతాలపల్లి: డోర్నకల్‌లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని డోర్నకల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిక్షంనాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. 1997లో ఏర్పడిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా ఉండి తండాలు గ్రామపంచాయతీలు కావాలని పోరాటం చేసినట్లు తెలిపాడు. ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సర్దార్, రాజశేఖర్, వీరన్న పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని రజాలిపేట గ్రామంలోని తూర్పు బజారు వినాయకుడి విగ్రహం వద్ద కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఉండ్రాళ్ల అభిషేకం జరిగింది. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగమల్ల నరేష్, శేఖరు, భద్రయ్య, శ్రీనివాసు, ప్రసాదు, భిక్షపతి, యాదగిరి, దామోదరు తదితరులు పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బస్టాండ్ సెంటర్ వద్ద గణనాథుడికి మూడోరోజు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో బుధవారం పూజలు నిర్వహించారు.

గార్ల: గార్ల మండలంలో వర్తక సంఘం భవనంలో వేంకటేశ్వరస్వామి సమేత శ్రీదేవి, భూదేవి అవతారంలో ప్రతిష్ఠించిన గణేష్ భగవాన్‌కు అర్చకులు కాందూరి లక్ష్మినారాయణ చార్యులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ యువసేన కమిటీ నిర్వాహకుడు విశాల్‌జైన్, కట్ట రమేష్ పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక బ్యాంక్ స్ట్రీట్‌లోని పాత వేంకటేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపం భక్తులను ఆకట్టుకుంటుంది. ప్రత్యేక గదులు ఏర్పాటు చేసి గదులలో రాధాకృష్ణుడు, శివుడు, వివిధ రంగులతో అలంకరించిన దీపాలను ఏర్పాటు చేశారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని ఆర్యవైశ్యభవన్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడు శాకాంబరుడి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలురకాల కూరగాయాలతో వినాయకుడి విగ్రహాన్ని నిర్వాహకులు అలంకరించారు.

అన్నదానం

మహబూబాబాద్: అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలోని కుమ్మరికుంట్ల, రెపోని గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో నియోజకవర్గ యువనేత డీఎస్ రవిచంద్ర వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహాఅన్నదాన వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు మండల సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఒలాద్రి మల్లారెడ్డి, సర్పంచ్‌లు అల్లం కృష్ణ, నాగిరెడ్డి శైలజ, తదితరులు పాల్గొన్నారు.



మానుకోటలో పూజలు చేస్తున్న ఎఫ్‌బీఓ రవీందర్ కుటుంబ సభ్యులు



దంతాలపల్లి: అన్నదానం చేస్తున్న రవిచంద్ర



మహబూబాబాద్: అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



కేసముద్రం: శాకాంబరుడి అలంకరణలో వినాయకుడు



డోర్నకల్: చంద్రయాన్ సెట్టింగ్ మధ్యలో వినాయకుడు



కురవి: బస్టాండ్ సెంటర్ వద్ద..

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలుస్తాం

తొర్రూరు రూరల్: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు నిరంతరం అండగా నిలుస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని జీకేతండాకు చెందిన అజ్మీర యాకు ప్రమాదవశాత్తు మృతి చెందగా, పార్టీ ఇన్సూరెన్స్ రూ.2లక్షల చెక్కును మృతిడి భార్య హస్లీకి బుధవారం అందించాడు. కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌రావు, మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సర్పంచ్ అచ్చమ్మ పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

పెద్దవంగర: మండలంలోని రాజ్‌మాన్ సింగ్ తండాకు చెందిన సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువజన నాయకులు గుగులోత్ గణేష్, యాకన్నలతోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి దయాకర్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



చెక్కు అందిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

అనంతరం మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన బచ్చు లచ్చయ్య, తండాల సలేంద్ర ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించాడు. ఒక్కొరికి రూ. 5వేలు చొప్పున ఇరు కుటుంబాలకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంగని శంకర్‌రావు, సల్లెండి సుధాకర్, పోలకొండ కృష్ణమూర్తి శర్మ, లింగాల రమేష్, మహంకాల దయాకర్, గద్దల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



మహబూబాబాద్: సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు



గార్ల: కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మహబూబాబాద్: అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె బుధవారం నాటికి పదో రోజుకు చేరింది. కార్యక్రమంలో స్నేహబిందు, ఎల్లారీశ్వరి, మంగా, మల్లికాంబ, అండాలు, రమ, లలిత పాల్గొన్నారు.

గూడూరు: ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను రెగ్యులర్ చేస్తూ, వేతనాలు పెంచాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమాక్రసీ నాయకులు అచ్చన్న, రణధీర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సమ్మెకు మద్దతు పలికారు.

కురవి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన నిరవధిక దీక్షకు సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య సందర్శించి సంఘీభావం తెలిపారు.

గార్ల: న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గార్ల నెహ్రూసెంటర్‌లో అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఐద్వా మహిళా సంఘం నాయకురాలు అలువాల సత్యవతి, రమ సందర్శించి సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ శ్రీనివాసరావు, టీచర్లు సుజాత, పద్మ, సరిత పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై నిరంకుశ వైఖరి సరికాదు

తొర్రూరు: అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం సరికాదని కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక దీక్షకు ఝాన్సీరెడ్డి, ఆమ్‌ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ మాలోతు సురేష్‌లు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తూనం రోజా, కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, మేకల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి చర్యలు

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, రైతులకు వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఏఎంసీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ అన్నారు. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం బుధవారం ఏఎంసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్ మాట్లాడుతూ.. మార్కెట్ ఆదాయం పెంపునకు, చెక్‌పోస్టుల అభివృద్ధికి అందరు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. వచ్చే సీజన్ నుంచి మార్కెట్‌కు సరుకులు తీసుకువచ్చే రైతులకు రూ.5కే భోజనం అందించేందుకు చర్య తీసుకోవకోవాలని తీర్మానించామని తెలిపారు. ఏఎంసీ ఆవరణలోని పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మార్కెట్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సెక్రటరీ షంషీర్, ఏఎంసీ డైరెక్టర్లు కత్తుల ఎలేందర్, ధరావత్ బాలు, బొంత వెంకన్న, కందుల నరేష్, సామ బిక్షంరెడ్డి, బానోత్ సరియా, కృష్ణ, ఆంజనేయులు, వెంకన్న, ఎంఎస్ రమేష్, ఏఎంఎస్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ విద్యాసాగర్

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

తొర్రూరు రూరల్: మతిస్థిమితం లేకపోవడంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మాటేడు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై జగదీష్ కథనం ప్రకారం.. కొండ్ర సారయ్య(40) అనే వ్యక్తి కొన్నేళ్లుగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాడు. మనస్తాపానికి గురై వ్యవసాయ బావి సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం తొర్రూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అస్వస్థతకు గురైన అంగన్‌వాడీలు

దంతాలపల్లి: మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు నీల, సునీత, శాంత, ఆయా వెంకటలక్ష్మీ ఎండతీవ్రతకు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

గూడూరు: మండలంలోని నాయకపల్లి, అయోధ్యపురం, గాజులగట్టు గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ తెలిపారు. నాయకపల్లి అధ్యక్షుడిగా కడారి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చీకటి రాములు, ప్రధాన కార్యదర్శి తండా శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు రేఖ మురళి, అయోధ్యపురం అధ్యక్షుడిగా ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు వీరన్న, యాకన్న, ప్రధాన కార్యదర్శి వీరేశం, యువజన అధ్యక్షుడు అభిరాం, గాజులగట్టు అధ్యక్షుడిగా వెంకన్నగౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి భిక్షపతి, యువజన అధ్యక్షుడు కార్తీక్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.

యువతను మోసగిస్తున్న పాలకులు



మాట్లాడుతున్న ప్రదీప్

కేసముద్రం: కేంద్ర, రాష్ట్ర పాలకులు కుటిల రాజకీయ కుట్రలతో యువతరాన్ని మోసగిస్తుందని పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్.ప్రదీప్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పీవైఎల్ 8వ మహాసభలో ఆయన మాట్లాడారు. పాలకులు ఉపాధి భద్రతను, సంక్షేమాన్ని గాలికి వదిలేసి రాజకీయాలకు జెండాలు మోసే పావులుగా యువతను వాడుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర కుట్రలను యువత అర్థం చేసుకోవాలని, ఇచ్చిన హామీల అమలుకోసం పోరాడాలని అన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుగు అనిల్ అంతకు ముందు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి, ప్రధాన కార్యదర్శి సూర్యం, వీరన్న, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడిగా కందాల రంగయ్య, ఉపాధ్యక్షుడు శ్రీను, కోశాధికారి ప్రవీణ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మైనార్టీ గురుకులం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇమాముద్దీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకులం బాలుర జూనియర్ కళాశాలల్లో బుధవారం మానుకోట పోలీస్‌శాఖ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో, మానవ అక్రమ రవాణా, భరోసా, షీటీం విద్యార్థులకు, మహిళ రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే మానవ విలువలు, నైతిక సంబంధాలు నేర్చుకుని, వాటిని ఆచరించడంతో సమాజంలో ప్రతి ఒక్కరూ మంచి పౌరులుగా గుర్తింపు పొందుతారన్నారు. కార్యక్రమంలో మహిళా కానిస్టేబుళ్లు ఊర్మిల, జ్యోత్స్న, పార్వతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మురళి



మురళికి నియామక పత్రం ఇస్తున్న జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు

మహబూబాబాద్ అర్బన్: బీజేపీ మానుకోట జిల్లా ఉపాధ్యక్షుడిగా మోసంగి మురళిని నియమిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు బుధవారం తెలిపారు.

దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడిగా మనోహర్

డోర్నకల్: బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడిగా డోర్నకల్‌కు చెందిన చెరుకుపల్లి వెంకటమనోహర్‌ను నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు నియామకపు పత్రాన్ని అందించారు

బీజేపీ మండల అధ్యక్షుడిగా భద్రసేనాగౌడ్

కురవి: బీజేపీ మండల అధ్యక్షుడిగా తట్టుపల్లి గ్రామానికి చెందిన బుడిగె భద్రసేనాగౌడ్‌ను నియమిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు బుధవారం నియామకపు ఉత్తర్వులను అందజేశారు.

బోనస్ డబ్బులు చెల్లించాలి

గూడూరు: ఫారెస్టు అధికారుల నుంచి తునికాకు కూలీలకు 2016 నుంచి 2022 వరకు రావాల్సిన బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమాక్రసీ కొత్తగూడ, గూడూరు, గంగారం మండల సబ్ డివిజన్ కమిటీ సభ్యులు కొట్టెం అచ్చన్న, జోగ రణధీర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం బోనస్ డబ్బుల విషయంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చెల్లించాలని డిమాండ్ చేస్తూ పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తునికాకు బోనస్ డబ్బులను 2022 వరకు విడుదల చేసిందన్నారు. కానీ ఫారెస్టు అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడి డబ్బులు కాజేశారని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు మెమోరాండం అందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, జీవన్, భద్రక్క, వీరస్వామి, వజ్జయ్య, భద్రయ్య, సాంబరాజు, సరిత పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చెట్లు నరికితే చర్యలు

డోర్నకల్: నిబంధనలకు విరుద్ధంగా చెట్లు నరికితే చట్టపరంగా చర్య తీసుకుంటామని ఫారెస్ట్ శాఖ డోర్నకల్ రేంజ్ సెక్షన్ అధికారి కిషన్‌రావు తెలిపారు. స్థానిక చర్చి కాంపౌండ్‌లోని పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నరికిన చెట్లను పరిశీలించారు.

గొర్రెలు పంపిణీ చేయాలి

బయ్యారం: రెండోవిడత గొర్రెల కోసం తమ వాటాధనం డబ్బులు కట్టిన వారందకీ వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని, బయ్యారం గొర్రెల పెంపకందారుల సొసైటీ అధ్యక్షుడు బండారి మల్లయ్య ప్రభుత్వాన్ని బుధవారం కోరారు.

ప్రోత్సాహక నగదు అందజేత

బయ్యారం: మండలంలోని ఉప్పలపాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలో ప్రతిభ కనపర్చిన విద్యార్థినులు ప్రవళిక రూ.2వేలు, కావ్యకు వేయి రూపాయలను భిక్షపతి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కొమిరె ఉప్పలయ్య, రమాదేవి, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్లు కల్పించాలి

నెహ్రూసెంటర్: ప్రమోషన్లలో బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉద్యోగుల సంఘం మండల కన్వీనర్ రఫీక్ ప్రభుత్వాన్ని బుధవారం డిమాండ్ చేశారు. ఈసందర్భంగా రఫీక్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రమోషన్లలో రిజర్వేషన్ లేకపోవడంతో కిందిస్థాయిలోనే రిటైర్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

రామ్మూర్తి సేవలు చిరస్మరణీయం

నెహ్రూసెంటర్: మాజీ వార్డు కౌన్సిలర్, సీపీఐ నాయకుడు దాస్యం రామ్మూర్తి పార్టీ కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. జిల్లా కేంద్రంలో రామ్మూర్తి సంస్మరణ సభ బుధవారం నిర్వహించారు. సంస్మరణ సభలో బి.అజయ్‌సారధిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం మంజూరు

గార్ల: మండలంలోని ముల్కనూరు పంచాయతీకి గ్రంథాలయం మంజూరైనట్లు ఎంపీడీఓ జి.రవీందర్ బుధవారం తెలిపారు. ముల్కనూరు పంచాయతీలో త్వరలో నూతన గ్రంథాలయం (స్టడీ సెంటర్) ను ప్రజాప్రతినిధుల చేత లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు.

నేటినుంచి రైల్వే గేటు మూసివేత

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామ శివారులో గల (83ఎల్సీ) రైల్వే గేటు గురువారం నుంచి ఈనెల 25వ తేదీ సాయంత్రం 6గంటల వరకు మూసివేస్తారని మహబూబాబాద్ రైల్వేస్టేషన్ పర్యవేక్షకులు కనకరాజు బుధవారం తెలిపారు. అనంతారం నుంచి మొగిలిచర్ల, ఇతర తండాల ప్రజలు రైల్వే అధికారులకు సహకరించాలని కోరారు.

ప్రత్యేక పూజలు

కురవి: ముఖ్యమంత్రి కేసీఆర్ మనస్సు మార్చాలని కోరుతూ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేసి వీరభద్రస్వామికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జాక్ నాయకులు వీరన్న, ఖాదర్, మంజుల, కల్పన, బాబులాల్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

బయ్యారం: పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని జగ్గుతండా సర్పంచ్ బోడ రమేష్ అన్నారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని జగ్గుతండాలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యురాలు సాయిశ్రీలత, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి, కార్యదర్శి ఉష, ఏఎన్ఎం సమ్మక్క పాల్గొన్నారు.

జీవ ఎరువులపై ప్రదర్శన

కురవి: జీవ ఎరువుల ప్రాముఖ్యతపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం వరంగల్‌కు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమాన్ని కురవి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ మాలతీ, కిషోర్‌ల పర్యవేక్షణలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థినులు కీర్తన, రంజని, రికిత, ప్రవళిక పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్‌కు 15మంది ఎంపిక



నెల్లికుదురు: ఇనుగుర్తి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ఐ స్కూల్ గేమ్స్‌లో మేజరాజుపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 15మంది జోనల్ స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం శాగంటి స్వామి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

నెహ్రూసెంటర్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎంఆర్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ అన్నారు. బుధవారం ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో దుప్పెల్లి అనిల్, శాగంటి రమేష్, ప్రవీణ్, శ్రీనివాస్, ఎల్లయ్య పాల్గొన్నారు.

బీమా సౌకర్యం కల్పించాలి

కేసముద్రం: మార్కెట్‌లో పనిచేసే కార్మికులకు లైసెన్స్‌లను ఇచ్చి, ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలుచేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు శివారపు శ్రీధర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సంఘం ఆధ్వర్యంలో గ్రేడ్–3 సెక్రటరీ రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మేకల రాజు, బండి రాజు, శ్రీనివాస్‌రెడ్డి, యాకయ్య, యాకుబ్, సూరయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన ఉండాలి

పెద్దవంగర: ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలని పల్లె దవాఖాన వైద్య అధికారి మహిపాల్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పల్లె దవాఖానాలో పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై ర్యాలీ అనంతరం ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం హరిత, ఆశాలు కవిత, సునీత, మంజుల, రేణుక పాల్గొన్నారు.

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో సోనియాగాంధీ చిత్రపటానికి మాజీ జెడ్పీటీసీ సభ్యులు జిన్నారెడ్డి పద్మజ పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా పద్మజ మాట్లాడుతూ.. సోనియా గాంధీ సారథ్యంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న యూపీఏ ప్రభుత్వంలోనే మహిళా బిల్లు రాజ్యసభలో ఆమోదింపజేశారన్నారు. తర్వాత లోక్‌సభలో కొన్ని సాంకేతిక కారణాల దృష్ట్యా అది ఆమోదం పొందలేకపోయిందని, నేడు అదే బిల్లు లోక్‌సభకు రావడంతో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఆమోదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నసీతారాములు, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు తేజావత్ శంకర్, భూక్య అశోక్, గాడిపెల్లి సునీల్, గుగులోతు శ్రీను, రాధా, కాంతి, కార్యకర్తలు పాల్గొన్నారు.